
# హత్యాతే హత్యాలు!




కొడవటిగంటి కుటుంబరావు

నాగ్గుబులుగా ఉంది.

"భద్రం!" పిలిచాను.

భద్రం పత్రిక అదేపనిగా చదువుతున్నాడు. చదవటం కష్టం. నాకు తెలీదా? ఎందుకు వాడు అదేపనిగా చదవటం? పోనీ డిటెక్టివు సాహిత్యం ఉంటుందాంటే అదీ లేదాయె. డిటెక్టివు లంతా తుపాకేసినట్టు మాయమయా రెంచేతా?

"ఏంటి, గురో?" అన్నాడు చంద్రం, పత్రికలోనించి నింపాదిగా జవాబిస్తూ.

"డిటెక్టివు లంతా తుపాకేసినట్టు మాయమయా రెంచేత, భద్రం?" అడిగాను.

"ఇప్పు డాళ్ళకి గిరాకీలేదు, గురో. అనువెంపలాయమెం టొచ్చేసిం దాళ్ళకి."

ఆలోచించాను.

"అనువెంప లంటే ఏవిటి, భద్రం?"

"నిరుద్యోగవన్న మాట. పన్లేదు. ఆళ్ళమటు కేం జేస్తారు. చానామంది సినిమాల్లో ఆటిల్లో జేరిపోయినారు."

"నే న్నమ్మను, భద్రం. నీ సినిమా పిచ్చికొద్దీ హట్లా మాట్లాడుతున్నావు."

"అదేంటి, గురో? గుండెలోబల్లెం ఏంటి? దరిబీసు నంబరువన్ ఏంటి? కత్తిమీద పిస్తోలేంటి? అన్నిడిటెక్టివ్ ఫిలిములేగా?"

ఆలోచిస్తున్నాను.

"చూడు, భద్రం! డిటెక్టివులు సినిమాల కెక్కారంటే అది పెద్ద హూత్పాతనే. కారణం ఏంటయుంటుం దంటావ్? అంతకులు లేకనా? మరింకెందువల్ల?" అడిగాను.

"పత్తిరిక చదవండి, గురో, మీకే తెలుస్తది. అంతకులు లేకపోవట మేంటి? హత్యలు కోట్లు, లచ్చలు, వేలకువేలు! కాని బయిరంగంగా, బట్టబయలుగా, పట్టపగలే జరిగిపోతున్నాయి. ఇంక డిటెక్టివుగాడు చేసే దేంటి?"



నాకు ఉత్సాహ వొచ్చింది.

"నిజంగానా, భద్రం. అయితే మనం కులూలు పట్టుకుని ఈ అత్యాచారాల డిటెక్టివు చేసిపారేగూడదూ?"

"ఏంటి మనం చేసేది? అందరూ చూస్తుండగా జరిగే హత్యలకి కులూలేంటి, గురో. ఒక పౌరసెనను తీస్తివి. పోలీసులు తుపాకులేసి కాల్చి ముప్పయ్యిద్దరిని చంపేసిరి. ఇంక నువు చేసే దేంటి? రైలుకు రైలు ధామ్మని గుద్దుకొనె. నూట పన్నెండుమంది చచ్చిరి. మిగిలిన వెయ్యిన్నూట పదహారుమందీ, గాయపడ్రి. ఇంక నువు చేసే దేంటి? తొంబయ్యారు మం దెక్కెల్లే యిమానం నడాకాశంలో తొప్పిన పేలె. అందరూ పైసలా-ఎయిరోస్టెసుతో సహా."

"అబ్బా! ఇంత హాశ్చర్యకరంగా అత్యాచారాలు జరుగుతుంటే అంతకులే దొరకటం లేదన్నమాట!"

"యెతికిచచ్చినా దెవడని? హత్యలింతేనా? యుద్ధం! దీపావళి అనుకో, గురో! బాంబర్లమీద పోనూ, నేపాళం బాంబు లెయ్యనూ! ఊళ్ళకూళ్ళ మతాబాలల్లే యెలుగుతున్న యనుకోల్సిందే."

"అ దెక్కడ, భద్రం."

"వీత్నాం అనే దేశంలో."

"అంతకులు దొరకరా?"

"పట్టుబడితే దొరుకుతారు. కాని పట్టు



కునే దెట్టా? ఆళ్లు యిమానాల్లో రంయోమని పారిపోతారు. ఒక నేపాళం బాంబెయ్యి, పారిపో. అదీ వరస."

"ఎవ రాళ్ళు?"

"అమెరికాయిలు."

"గొప్ప అంతకు లన్నమాట. విమానంలో పారిపోయే అంతకుణ్ణి పట్టుకోటం తేలిక్కాదు, భద్రం! చాలాకష్టం. కులూలన్నీ గాల్లో కొట్టుకుపోతై."

"కొందరు అమెరికాయి అంతకులు చిక్కారు, గురో. కాని ఆళ్ళని ఏవీ అనటానికిలేదు. మా యిమానికు ల్నేవన్నా చేశారో నేపాళంబాంబు వేసి మీ రగతం చూస్తానని అమెరికాయి పెరిసిడెంటు పీత్నాంవాళ్ళని బెదరగొట్టాడు. అంతతో పీత్నాంవాళ్ళు కాస్త తగ్గారన్నమాట."

నాకు నిస్పృహ కలిగింది. పీతునాం పోయి అంతకులను పట్టి ప్రయోజనం ఉండదు. లంచాలు మెక్కిన మంత్రిని పట్టుకున్నట్టే.

"ఏం, భద్రం? మనం పీత్నాం పోయి అంతకులను డిటెక్టివు చేసికూడా ఏంలాభం? లంచాలు మెక్కిన మంత్రిని పట్టుకున్నట్టే!" అన్నాను.

"అవును, గురో. యిశారణ చేసేది లేదు పొమ్మంటారు! ఎందుకొచ్చిన అయిరాన! ... కాని డిటెక్టివులకి అమెరికాయిదేశం సొరగం, గురో."

"ఎంచేత, భద్రం?"

"ఎంచేతానా?" భద్రం పత్రికను తీసి, పటుక్కున విప్పి, పెళుక్కున విరిచి, ఏగాదిగా చూసి, "అమెరికాయిలో రెండునిమిషాలకో అత్య; అరనిమిషానికో మానభంగం. స్త్రీలు ఒంటరిగా యీధులెంట తిరగటం అపాయం. అట్టా అని అమెరికాయి పోలీసులే యెచ్చరిస్తు

న్నారు. సావిరంగా. అక్కడ డిబెక్టి వులకి చేతినిండా ఊపిరిసలపనంతపని!"

నాకు హుత్సాహ వొచ్చింది.

"మనం అమెరికాయికి పోదావా, భద్రం?"

"అదీ అంత తేలిక్కాదు, గురో. పెళ్ళిపిచ్చీ అని సాంవి చ్చెబుతారు చూడూ. అదేమో స్తరు. అమెరికాయిలో కోట్లూ, లచ్చలూ డాలర్లు. కాని డాల ర్లుంటేగాని అక్కడికి పోలేం. అదే చిక్కు.

ఆలోచించాను.

"డాలర్లంటే ఏవిటి, భద్రం."

"మనకు రూపాయిల్లేవూ? అట్టాగే ఆళ్ళకిడాలర్లు. ఓకట్టబీడీలు కావాలనుకో, ఓ డాలరిచ్చి చిల్లర తీసుకుంటాం. ఓ సోడా తాగినా అంతే. అది ఆళ్ళ డబ్బు. కాని డాలరంటె మోత. మన రూపా యికీ, ఇంగిలీసోడి సవరుకూ, మరి ఇంకేడబ్బుకీ అంతగనత లేదనాల్సిందే. డాలరు! డాలర్లున్నాడు సిటారుకొమ్మెక్కి కూర్చున్నా డన్నమాటే!"

ఆలోచిస్తున్నాను.

"మాటొరసకి నాకు డాలర్లు కావా లంటే ఏం చెయ్యాలి?"

"ముందు అమెరికాయికి పోవాలి. కురురిసావదు, గురో. ఈ ఆలోశన నాకు శాన్నాళ్ళయి కలిగిందనుకో. ఏం దేశం! సొరగం! ప్రతిబుల్లాడికీ ఓ బుల్లికారు, ఓ బుల్లిపిస్తోలు, ఒ బుల్లి రేడియో–ట్రాన్సిటారు రేడియో. ఎంత బుల్లిదంటె, చేతి గడియారవం తుంటుంది. దాని మోతా, చెవులు గడెలు పడాల్సిందే. అక్కడంతా రూల్సు. మన నల్లోళ్లు తెల్లాళ్ళతో కలవరాదు. నల్లా ళ్ళకు యేరే రైలుపెట్టెలు, యేరే టీ అంగళ్లు, యేరే పాకీదొడ్లు, యేరే యిళ్లు. తెల్లమ్మాయికేసినల్లోడు చూశాడా, సపా! అయినా అక్కడ సొరగం! ఇంక తెల్లాళ్ళకెంత సొరగం గుండాలి? ఏం, గురో?"

"మనం మాటొరసకి డాలర్లు కొంటే అక్కడికి పోలేం?"

"ఎందుకు పోలేం, గురో? మన చుప్పన్న బావమరిది అమెరికా యెళ్లొ చ్చాడు. ఆయనగారే నాకిదంతా చెప్పింది. పాసుపోర చేశాడంట. ఇంజె క్షన్లు పుచ్చుకున్నాడంట. యిమానం యెక్కాశాడు."

"రూపాయి కెన్నిడాలర్లు, భద్రం?" అడిగాను.

భద్రం ఒక వెధవనవ్వు నవ్వి, "అట్నుం చిటు, గురో. డాలరు కెన్ని రూపాయల నడగాలి, గురో. యెనక డాలరుకు నాలుగైదురూపాయ లుండేవి. ఇప్పుడు గనంగా పెంచి తొమ్మిది, పది చేశారు," అన్నాడు.

"అబ్బా, మన రూపాయికి అమెరి కాయిలో గిరాకీ పెరిగిందన్నమాట!



అక్కడ ఏంభాష మాట్లాడతారు, భద్రం. మనభాష మాట్లాడతారా?"

"అంతా ఇంగిలీసు, గురో. ఎస్సార్, నోసార్! గుడ్‌మోర్నింగ్! వైడూ యూడూ! హౌమెనీ ఈజ్ దట్ దిస్ వాట్! అయితే ఏం, గురో? అక్కడ తెలుగొచ్చినాయన ఒక డున్నాడంట! ఆయనతో తెలుగు మాట్లాడేయొచ్చు."

"అక్కడ డిడెక్టివులు డబ్బు బాగా సంపాదిస్తారా?"

"మెల్లిగా అడుగుతున్నావా, గురో. మనఓటల్లో పళ్ళాలు కడిగే మణిగాడు లేడూ? ఆ పని చేస్తే నెలకు రెండొందలడాల ర్లిస్తారు. అంటే రెండువేల రూపాయ లనుకో!"

నా గుండె వేగంగా కొట్టుకుంటున్నది.

"ఇందులో అబద్ధం లేదు గద, భద్రం?"

"సత్తెప్రమానకంగా, గురో. రోడ్లూడ్చేవాడికి రోజుకు పదిడాల ర్లిస్తారంటే!"

అమెరికాయి కెళ్ళాలి. తప్పదు. ప్లేట్లు కడుక్కుంటూ, రోడ్లూడుస్తూ డిటెక్టివు చెయ్యొచ్చు. భద్రం నెలకో రెండువేలూ, నేను నెలకో రెండువేలూ కలిపి నాలుగువేలు సంపాదిస్తూ అంతకులను వేటాడతాం. రెండునిమిషాల కో అత్యాచారం. చేతినిండా పని! జేబునిండా డబ్బు!

ఒకటే సందేహం — అంతడబ్బు ఏం చేసుకునేట్టు?